**"నీకు నా మీద ప్రేమ ఉంటే ఒక కోరిక తీరుస్తావా?"**

**"ఈ ప్రశ్న బావోలేదు. 'ఉంటే' అని సంశయం, తీరుస్తావా అని సందేహం ... నువ్వింకా నన్ను పరాయివాడిలా చూస్తున్నావు!"**

"పరపత్నిని కదా! పరాయిదాన్నే!"

"పరస్పరం రహస్యం వదిలేసుకున్నాక పరువాలు పరిచి పంచుకున్నాక ... ఇంకా స్వ - పరాయిలేముంటాయి?"

"సరేలే, నా కోరిక తీర్చాలి. రెడీనా?"

"ప్లెజర్! చెప్పు, మొన్న సాయంత్రమే అనుకున్నా నీ కో మాంఛి గిఫ్ట్ ఇవ్వాలని ."

"ఆగు, నన్ను మాట్లాడనీ ... పెళ్లయిన ఒక ఆడది పక్కింటి వాటాలో బాచ్‌లర్‌ని ఆఫీసుకు సెలవు పెట్టమని ... మాటు మణిగిన మధ్యాహ్నం తలుపు కొట్టి వాళ్లింట్లో చొరబడితే ...?"

"ప్రేమ."

"కాదు."

"పోనీ, తాపం."

"కాదు."

"ఇంకేమంటారు?"

"చెప్పు, తెలుసు!"

"కామం."

"కాదు."

"ఇంకేమంటారు?"

"కోరిక, దురద ... ఇంకా ఏవేవో బూతు కూతలు అంటారు. ఎందుకు ఇవన్నీ అడుగుతున్నావు? టైమ్ వేస్ట్!"

"ఏం లేదు, నేను మొన్న మధ్యాహ్నం నీ పరుపు మీద పడుకోవంట - వాటిల్లో ఏ కేటగిరి అని ...'

"ఇవేమీ కాదు."

"మరి?"

"నా తపస్సు ఫలించిన అదృష్టం అంటాను.'

"దూరం! దగ్గరకు రాకు! చెప్పు."

"అబ్బా ఏంటి ...? మొన్న వెన్నెల్లా వచ్చి, ఇవాళ వేసవిలా వెనక్కి తోస్తావు?

"ఇంకాస్సేపట్లో ఆయన కాంప్ నుంచి వస్తారు. త్వరగా చెప్పు. నా కోరిక తీరుస్తావా?'

"తీరుస్తా."

"నువ్వు చచ్చిపోవాలి."

"నీ ఒళ్లోనా? హాయిగా ...!"

"కాదు. ఎలక్ట్రిక్ షాక్‌తోనో, ట్రైన్ కింద తల పెట్టో ..."

"అదేం కోరిక?"

"నేనే నిన్ను మర్డర్ చేయలేనుకనుక, నువ్వు బతికి ఉండకూడదు కనుక."

"మీవారొచ్చాక బ్లాక్ మెయిల్ చేస్తానని

# ఛీ!

శృంగార వీధి



భయమా?"

"బ్లాక్ మెయిల్‌కి నేను బెదరను. అలాంటి పరిస్థితి వస్తే నువ్వు మా ఇంటికి వచ్చి రేప్ చేయబోయావని ఆయన్ని ఉసిగొల్పి నమ్మించగలను. ఆయనే నిన్ను దగ్గరుండి ఆత్మహత్య చేయించేస్తారు."

"బావుంది. సెలవు పెట్టమని చెప్పి, తలుపు తిట్టి పిలిచి నా కో ఛాన్సిచ్చింది నువ్వు. ఇప్పు డిలా మారావు."

"అవును. మారిపోయా! నువ్వు బతికుండకూడదు. చచ్చిపోవాలి."

"ఎందుకు పాపం?"

"నువ్వు మగాడివి కాదు కనుక!"

"మొన్న 'అమర సుఖం' అని థాంక్స్ చెప్పిన నోరేనా అది!"

"మగతనం అంటే నీ సెక్స్ బలం కాదు నేను అటున్నది ..."

"మరేమిటో?"

"అయినింటి ఆడది - పెళ్లయిన స్త్రీ తనకున్న ఏదో సమస్యకి చికిత్సగా నీ దగ్గరకి వస్తే ... ఊరూ, వాడా యాగీ చేస్తున్నావు చూడు, ఆ దుర్మార్గానికి.'

"నే-నెవ్వరితో ... ??"

"షటప్!"

"నేను నైతికంగా నేరమే చేసుండచ్చు. నేను సమర్థించుకోలేను కూడా. నేను చేసిన పెద్ద నేరం ఏమిటో తెలుసా ... నిన్ను సెలెక్ట్ చేసుకోవడం. ఓ అందమైన ఆడది నీ దగ్గరకి వచ్చిందంటే నీకో పెద్ద క్రెడిట్ అని ప్రచారం చేసుకుంటున్నావు. కానీ ఆమె మనస్సుని అర్థం చేసుకోలేకపోయావు. నీ రూమ్ కొచ్చే నీ ఫ్రెండ్స్ అందరూ ఇవాళ నాకేసి చూసిన చూపులు తెలుసా ...? నీకు దొరికిన గోల్డెన్ కాయిన్‌కి ఖుషీగా వాళ్లకి నిన్న నువ్వు తాగించిన బీర్లు ఇక్కడ నన్ను చూసి త్రేన్చారు."

"నిజమా?"

"నా అవసరం కదా అని వస్తే, ప్రేమ నటించి ... నువ్వు చేసే బీభత్సం ఇదా? ఓ సంగతి తెలుసుకో? తలగడ కావలించుకుని పడుకునే బతుక్కి నేను తలుపు తట్టడం ఓ వరం అని!"

"మాట్లాడకు ... విను ...!"

"సెక్స్ అనేది రెండు శరీరాల కలయిక కాదు, రెండు మనస్సుల ఒప్పందం. ఇలాంటి కుచ్చితమైన మనస్సుకి నా శరీరం అప్పగించినందుకు సిగ్గుపడుతున్నాను. ఇది పశ్చాత్తాపమే! నీకు ప్రాయశ్చిత్తం మాత్రం కావాలి. అదే ... నీ చావు!

"నీ అంతట నువ్వే చచ్చిపో! థూ...!"

"... ..."

"ఛీ"

Ⓟ

